**ఆకాశవాణి  హైదరాబాద్ కేంద్రం**

**ప్రాంతీయ వార్తా విభాగం**

**జాతీయ వార్తలు**

**తేదీ: 06.06.2024** **సమయం: 19.05 గంటలు**

**ముఖ్యాంశాలు**

1. కేంద్రంలో కొత్త ప్రభుత్వం ఏర్పాటు చేసేందుకు ఎన్.డీ.ఏ కూటమి సన్నద్ధమౌతోంది.
2. లోక్ సభకు ఎన్నికైన అనేక మంది కొత్త సభ్యులు కొత్త ఢిల్లీకి చేరుకుంటున్నారు.
3. మూడవసారి ప్రధానమంత్రి కానున్న నరేంద్ర మోదీకి పలు దేశాల అధినేతలు అభినందనలు తెలిపారు.
4. మ్యూనిక్ లో జరుగుతున్న **ISSF ప్రపంచ కప్** 2024 పురుషుల 10 మీటర్ల ఎయిర్ పిస్తోల్ పోటీలో ఈరోజు భారత షూటర్ సరాబ్ జోత్ సింగ్ బంగారుపతకం గెలుచుకున్నారు.

------------------

**EVE REV NADDA- MEETING**

కేంద్రంలో కొత్త ప్రభుత్వం ఏర్పాటు చేసేందుకు ఎన్.డీ.ఏ కూటమి సన్నద్ధం అవుతుంది. బీజేపీ జాతీయ అధ్యక్షుడు జె.పి.నడ్డా ఈరోజు కొత్త ఢిల్లీలో తన నివాసంలో కేంద్ర మంత్రులు, పార్టీ నేతలతో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో కేంద్ర మంత్రులు అమిత్ షా, రాజ్ నాథ్ సింగ్, పీయూష్ గోయల్, ప్రహ్లాద్ జోషి, మన్సుఖ్ మాండవీయ, అశ్వని వైష్ణవ్, బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి తరుణ్ చుగ్, పార్టీ నేతలు వినోద్ తవ్డే తదితరులు హాజరయ్యారు. కాగా, ఢిల్లీలో బీహార్ ముఖ్యమంత్రి నితీష్ కుమార్ నివాసంలో  పలువురు జెడీయూ నాయకులు సమావేశం అయ్యారు. నరేంద్రమోదీని తమ నాయకుడిగా ఎన్నుకున్న మరుసటిరోజు ఈ సమావేశం జరిగింది. ఇలాఉండగా రేపు కొత్తఢిల్లీలో ఎన్.డీ.ఏ పార్లమెంటరీ పార్టీ సమావేశం జరుగుతుంది. బీజేపీ, టీడీపీ, జెడీయూ, ఎల్.జె.పీ.ఆర్, శివసేన షిండే పార్టీ, జెడీ(ఎస్) తదితర భఆగస్వామ్య పార్టీల నేతలు ఈ సమావేశంలో పాల్గొంటారు. కాగా, నిన్న జరిగిన ఎన్.డీ.ఏ సమావేశంలో నరేంద్ర మోదీ నాయకత్వంలో దేవంలో అన్నిరంగాలలో సర్వతోముఖాభివృద్ధిఇ సాధించినట్టు ఒక తీర్మానం చేశారు. వరుసగా 3వ సారి ప్రభుత్వం ఏర్పాటుకు దేశప్రజలు సంపూర్ణ మెజార్టీతో గట్టి నాయకత్వాన్ని ఎన్నుకున్నట్టు కూడా ఆ తీర్మానంలో పేర్కొన్నారు.    (NSD)

-----------------

**REV. LOK SABHA SECRETARIAT-18TH LOK SABHA**

లోక్ సభకు ఎన్నికైన అనేకమంది సభ్యులు కొత్తఢిల్లీ చేరుకుంటున్నారు. 18వ లోక్ సభ సభ్యులుగా వారికి లోక్ సభ సచివాలయం స్వాగతం పలుకుతుంది. ఇందుకోసం అనేక ఏర్పాట్లు చేసినట్లు లోక్ సభ సభ్యులు వారి రిజిస్ట్రేషన్ సజావుగా జరిగేందుకు ఏర్పాట్లు చేసిన్నట్లు సచివాలయం తెలిపింది. సమయాన్ని ఆదా చేసేందుకు కాగిత రహిత డిజిటల్ ప్రక్రియ ద్వారా కొత్త సభ్యులు ఇండిగ్రేటెడ్ సాఫ్ట్వేర్ అప్లికేషన్ లో నమోదు చేసుకోవచ్చునని తెలిపింది. ఇదే సమయంలో కొత్త సభ్యుల ఎస్.బీ.ఐ బ్యాంకు ఖాతా తెరవడానికి, పర్మినెంట్ ఐడీ కార్డు జారీ చేయడానికి కేంద్ర ప్రభుత్వ ఆరోగ్యపథకం సీజీహెచ్.ఎస్ కార్డు జారీ చేయడానికి ఏర్పాట్లు చేశారు. ఈ ప్రక్రియ ఉదయం 8 గంటల నుంచి ఈ నెల 14వ తేది సాయంత్రం 8 గంటల వరకు అందుబాటులో ఉంటుంది. విమానాశ్రయంలో కొత్త సభ్యులకు మార్గనిర్దేశం

చేసేందుకు గైడ్ పోస్టులు ఏర్పాటు చేశారు. వెస్టర్న్ కోర్ట్ అనెక్జరీలో, హాస్టల్, రాష్ట్ర, కేంద్రపాలిత ప్రాంతాల భవనాలలో అతిథి గృహాలలో టూరిస్ట్ వసతిని ఏర్పాటు చేశారు. టూరిస్ట్ వసతిని ఏర్పాటు చేశారు. టూరిస్ట్ వసతి అందుబాటులో ఉండేందుకు సాఫ్ట్ వేర్ ఆధారిత కంప్యూటర్ సిస్టమ్ అందుబాటులో ఉంది. (NSD)

-----------------

**NDA ALLY- CHIRAG PASWAN**

ఇతర బీజేపీ మిత్రపక్షలతో పాటు ప్రతిపక్ష నేతలు తనను సంప్రదించారన్న వార్తలను లోక్ జనశక్తి పార్టీ రాంవిలాస్ వర్గం అధ్యక్షుడు చిరాగ్ పాశ్వాన్ త్రోసి పుచ్చారు. కాంగ్రెస్ పార్టీ సిద్ధాంతాలతో సంబంధం లేకుండా ప్రతిపక్షం ఇతర పార్టీలను సంప్రదిస్తున్నా – తమ పార్టీ మాత్రం ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ప్రభుత్వంలోని ఎన్.డీ.ఏ భాగస్వామి పార్టీగా కొనసాగుతుందని, నరేంద్ర మోదీ 3వ సారి ప్రధానమంత్రి పదవి చేపడతారని, ఎన్.డీ.ఏ లో ఏ ఒక్క మిత్ర పక్షం కూడా దీనిని అగౌరవ పరిచరాదని చిరాగ్ పాశ్వాన్ తెలిపారు. త్వరలో ఎన్.డీ.ఏ ప్రభుత్వం ఏర్పాటవుతుందని, పూర్తి 5 ఏళ్ళు కొనసాగుతుందని చెప్పారు.(NSD)

-----------------

**EVE PM GLOBAL LEADERS**

మూడవసారి ప్రధానమంత్రిగా ఎన్నికైన నరేంద్రమోదీకి యూరోపియన్ కమీషన్ అధ్యక్షులు ఉర్సులా-ఒన్డెర్-లెయన్ శుభాకాంక్షలు తెలిపారు. సార్వత్రిక ఎన్నికల్లో మూడవసారి ఘనవిజయం సాధించిన ప్రధానమంత్రికి ఆమె ఫోన్ లో అభినందనలు తెలిపారు. ప్రపంచంలో అతిపెద్ద ఎన్నికలను నిర్వహించిన్నందుకు భారత ప్రజాస్వామ్యాన్ని లెయన్ కొనియాడారు. ఇందుకు నరేంద్ర మోదీ యూరోపియన్ కమీషన్ అధ్యక్షులు ఉర్సులా-ఒన్డెర్-లెయన్ కు కృతజ్ఞతలు తెలిపారు. కాగా, ఆస్ట్రేలియా ప్రధానమంత్రి అంథోని అల్బనీస్ కూడా నరేంద్రమోదీకి శుభాకాంక్షలు తెలిపారు. తనకు శుభాకాంక్షలు తెలిపిన అల్బనీస్ కు కృతజ్ఞతలు తెలుపుతూ నరేంద్ర మోదీ.... గత సంవత్సరంలో తన ఆస్ట్రేలియా పర్యటన విశేషాలను, జీ20 శిఖరాగ్రసదస్సు సందర్భంగా గత సెప్టెంబర్ లో అల్బనీస్ తో జరిగిన సమావేశాన్ని గుర్తుచేసుకున్నారు. ఫ్రాన్స్ అధ్యక్షులు ఇమన్యుయోల్ మాక్రాన్ కూడా ప్రధానమంత్రి నరేంద్ర మోదీకి టెలిఫోన్ లో శుభాకాంక్షలు తెలిపారు. ఇందుకు నరేంద్ర మోదీ మాక్రాన్ కు

కృతజ్ఞతలు తెలుపుతూ... భారత్ – ఫ్రాన్స్ ల మధ్య ఉన్న విశ్వసనీయమైన వ్యూహాత్మక భాగస్వామ్యం రానున్న రోజుల్లో మరింత ఎత్తుకు చేరుకుంటుందని అన్నారు. హోరైజాన్ 2047 కార్యచరణ దిశగా తమ నిబద్ధతను పూర్తిచేసేందుకు కలిసి కృషిచేయలడానికి కట్టుబడి ఉన్నట్టు ఇరువురు నేతలు పరస్పరం తెలుపుకున్నారు. (NSD)

-----------------

**IPEF-INDIAN DELEGATION**

సింగపూర్ లో జరుగుతున్న భారత్ – పసిఫిక్ సౌభాగ్యం- స్వచ్ఛమైన ఆర్థిక వ్యవస్థ పెట్టుబడిదారు కార్యచరణ ఫోరం ప్రారంభ సమావేశంలో ఈరోజు భారత్ పాల్గొంది. ఈ సమావేశంలో పాల్గొన భారత ప్రతినిధి వర్గానికి వాణిజ్యశాఖ కార్యదర్శి సునీల్ బర్తవాల్ నాయకత్వం వహిస్తున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... ఈ ఫోరం ఒక ప్రత్యేక వేదికని, ఇందులోకి ప్రపంచ పెట్టుబడుదారులు, ప్రాజెక్టు ప్రతిపాదకులు, విధాన నిర్ణేతలు, విద్యావేత్తలను ఒక చక్రం కిందకు తీసుకురావడం సంతోషకరమని అన్నారు. ఇండో – పసిఫిక్ ప్రాంతంలో ఈ ఆధునిక సుస్థిర మైలిక సదుపాయాలను తీసుకురావడంలో ఈ ఛత్రం ఒక సాధనంగా ఉపయోగపడుతుందని కూడా వాణిజ్యశాఖ కార్యదర్శి చెప్పారు. శుద్ధమైన ఇంధనంతో పాటు పునరుత్పత్తి చేయదగ్గ ఇంధనం, హరిత హైడ్రోజన్, ఎలక్ట్రిక్ వాహనాలు వాటి మౌలిక సదుపాయాల ఏర్పాటుకోసం మనదేశం 500బిలియన్ అమెరికా డాలర్లకుపైగా అందించనుందని బర్తవాల్ చెప్పారు. (NSD)

-----------------

**RUSSIA MISSILE**

**రష్యాలోప**లి భూభాగంలోకి పాశ్చాత్య దేశాల తయారి ఆయుధాలను ప్రయోగించేందుకు ఉక్రెయిన్ ను అనుమతిస్తే అమెరికా, దాని యూరోపియన్ మిత్ర దేశాలకు దగ్గరగా తాము సంప్రదాయ క్షిపణులను మోహరిస్తామని రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ అన్నారు. ఉక్రెయిన్ యుద్ధం ప్రారంభం అయిన దగ్గర నుంచి మొదటి సారిగా పుతిన్ సీనియర్ సంపాదకులతో ముఖాముఖి మాట్లాడుతూ... రష్యా అణ్వస్త్రాలను ఉపయోగించదని, పాశ్చాత్య దేశాలు భ్రమపడరాదని అన్నారు. క్రిమ్లిన్ అణ్వస్త్ర సిద్ధాంతాన్ని తేలికగా తీసుకోవద్దన్నారు.

రష్యా భూభాగంలోకి పాశ్చాత్య దేశాల ఆయుధాలను ప్రయోగించడానికి ఉక్రెయిన్ కు అనుమతి ఇవ్వాలని నాటో అధిపతి Jens Stoltenberg పిలుపునిచ్చిన నేపథ్యంలో వివిధ క్షిపణుల మధ్య వ్యత్యాసాన్ని పుతిన్ తెలుపుతూ... శక్తివంతమైన క్షిపణులతో రష్యాపై దాడి చేయడానికి ఉక్రెయిన్ కు అనుమతిస్తే ఇందువల్ల తీవ్ర ఉద్రిక్తత పెరుగుతుందని, పాశ్చాత్యదేశాలు, రష్యాతో యుద్ధానికి దిగిన్నట్టు భావించవలసి వస్తుందని వ్లాదిమిర్ పుతిన్ చెప్పారు. అంతకుముందు అమెరికా అధ్యక్షుడు జో బైడెన్ రష్యా లోపతి భూభాగంలోని సైనిక లక్ష్యాలపై దాడి చేయడానికి ఉక్రెయిన్ కు అనుమతి యిచ్చారు. అయితే అమెరికా తయారి ATACMS, తదితర దీర్ఘ శ్రేణి క్షిపణులను ప్రయోగించరాదని ఉక్రెయిన్ పై నిషేధం విధించింది. (NSD)

-----------------

**INDIA-OMAN NAVY**

భారత్ – ఒమన్ ల మధ్య సాగర జలాల్లో ఉన్న ప్రస్తుత రక్షణ సంబంధాలను మరింత పటిష్టపరిచే లక్ష్యంతో ఇరుదేశాల మధ్య ఆరవ విడత సిబ్బంది చర్చలు కొత్త ఢిల్లీలో జరిగాయి. భారత నౌకా దళం అధికారులు, ఒమన్ రాయల్ నావీ అధికారులు ఈ నెల 4, 5 తేదీల్లో ఈ సమావేశం నిర్వహించారు. భారత నౌకాదళ ప్రతినిధి బృందానికి కమోడోర్ మన్ మీత్ సింగ్ ఖురానా, ఒమన్ రాయల్ నావీ బృందానికి కమోడోర్ జసీమ్ మహ్మద్ అలీ అల్ బలూషీ నాయకత్వం వహించారు. ఈ సిబ్బంది చర్చల్లో ఇరుదేశాల ఉమ్మడి సముద్రజలాల భద్రతా సమస్యలపై చర్చలు జరిపారు. గల్ఫ్ ప్రాంతంలో మనదేశానికి ఒమన్ సన్నిహిత భాగస్వామిగా ఉంది. నిరంతరం జరిపే ఈ సిబ్బంది చర్చలు – నౌకాదళ సహకారంలో స్థిరమైన లాభాలు పొందడంలో కీలక పాత్ర పోషిస్తాయి. (NSD)

-----------------

**ISSF WORLD CUP GOLD**

జర్మనీతో మ్యూనిక్ లో జరుగుతున్న **ISSF ప్రపంచ కప్** 2024 పురుషుల 10 మీటర్ల ఎయిర్ పిస్తోల్ పోటీలో ఈరోజు భారత షూటర్ సరాబ్ జోత్ సింగ్ బంగారుపతకం గెలుచుకున్నారు. ఫైనల్ లో సరాబ్ జోత్ 242.7 స్కోరుతో బంగారుపతకం సాధించారు. చైనాకు చెందిన క్రీడాకారుడు ఘ్యూహాంగ్ 242.5 స్కోరుతో రజతం, జర్మనీకి చెందిన రాబిన్ వాల్టర్ 220

స్కోరుతో కాంస్యపతకం దక్కించుకున్నారు. **ISSF ప్రపంచ కప్ పోటీల్లో** సరాబ్ జోత్ కు ఇది రెండవ వ్యక్తిగత బంగారు పతకం కాగా, గత సంవత్సరం భోపాల్ లో జరిగిన ఇవే పోటీల్లో ఆయన తొలి బంగారుపతకం గెలుచుకున్నారు. 2023 బకులో జరిగిన ఎయిర్ పిస్తోల్ మిశ్రమ టీం పోటీలో కూడా ఆయన బంగారు పతకం సాధించిన సంగతి తెలిసిందే. (NSD)

-----------------

**వెంకయ్య నాయుడు**

అంతర్జాతీయ వ్యవసాయ, ఆహార మార్కెట్ లో భారత్ ముందుకు వెళ్తోందని, గత మూడు ఆర్థిక సంవత్సరాల్లో ఆహార ధాన్యం ఉత్పత్తి పదిశాతం పెరగడమే అందుకు రుజువని మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్య నాయుడు అన్నారు. మూడేళ్లుగా దేశీయంగా ఆహార ధాన్యాల దిగుబడి 289 మిలియన్ టన్నుల నుంచి 330 మిలియన్ టన్నులకు చేరిందని ఆయన తెలిపారు. దేశ ఆర్థిక, సామాజిక అభివృద్ధికి వ్యవసాయ రంగం ఎంతో చేయూతనిస్తోందని, అందుకు డాక్టర్ స్వామినాథన్ చేసిన కృషి చిరస్మరణీయమని వెంకయ్యానాయుడు అన్నారు. నిన్న హైదరాబాద్ లో ఆయన డాక్టర్ స్వామినాథన్ స్మారకోపన్యాసం చేశారు. దేశం ఆహార, పోషకహార భద్రత సాధించే దిశగా సాగుతోందని చెప్పారు. (డెస్క్)

-------------

**ANKIT SSP-I 06.06.2024**

**REV. LOK SABHA SECRETARIAT-18TH LOK SABHA**

As several newly elected Members of Parliament **have started arriving in New Delhi,** Lok Sabha Secretariat is ready to welcome Members of the 18th Lok Sabha. In a release, The Secretariat said that several measures have been taken to welcome the Members and ensure their seamless registration. In a view to save time and use paperless digital process, the registration of the newly elected Members shall be done through an online integrated software application. Special arrangements have also been made for simultaneous opening of SBI bank account, issuing of permanent Identity Card, Central Government Health Scheme Card to the newly elected Members on the spot.

The Secretariat has ensured that the process will remain operational from eight in the morning to eight in the evening till 14th June including,